కృష్ణ జలాల హక్కులను కేంద్రానికి అప్పగించింది కాంగ్రెస్సే



మారేడ్‌పల్లిలోని మున్సిపల్ మైదానంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న తలసాని సాయికిరణ్‌యాదవ్



కార్ఖానాలోని క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే లాస్యనందిత ఆధ్వర్యంలో చలో నల్లగొండ సభకు బయలుదేరుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

- తలసాని, పద్మారావుగౌడ్ ఆధ్వర్యంలో కదిలిన గులాబీదళం
- నల్లగొండ సభకు తరలిన సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ బీఆర్ఎస్ శ్రేణులు

నల్లగొండ సభకు నాయకులతో కలసి తరలివెళ్తున్న సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ

బేగంపేట్, ఫిబ్రవరి 13 : కృష్ణ జలాలపై హక్కులను కేంద్రానికి అప్పగించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్‌యాదవ్ అన్నారు. నల్లగొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభకు మాజీ మంత్రి సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో సనత్‌నగర్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ ర్యాలీని మంగళవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని మున్సిపల్ మైదానంలో సాయికిరణ్‌యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు.

కేసీఆర్ కృష్ణ జలాలపై హక్కులను కాపాడారు: తలసాని సాయికిరణ్‌యాదవ్

బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్‌యాదవ్ మాట్లాడుతూ.. 10 ఏండ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కృష్ణ జలాలపై హక్కులను కాపాడుతూ వచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన రెండు నెలల్లోనే కృష్ణ జలాలపై ఉన్న హక్కులను కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న కేఆర్ఎంబీకి తాకట్టు పెట్టి ఈ ప్రాంత రైతులు ప్రజలకు తీరని అన్యాయం చేసిందన్నారు. . ప్రాజెక్ట్‌లను కేఆర్ఎంబీకి అప్పగిస్తామని లేఖను ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందో సమాధానం చెప్పాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. కృష్ణ జలాలపై హక్కుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నల్లగొండ సభకు పిలుపునిచ్చారన్నారు. సభకు తరలివెళ్లిన వారిలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, మల్లిఖార్జున్‌గౌడ్, నాయకులు బాల్‌రెడ్డి, గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, వెంకటేశంరాజు, శ్రీహరి, నాగులు, సంతోష్, లసాని మహేశ్ యాదవ్, లక్ష్మీపతి, ధర్మేంద్రయాదవ్,శేఖర్ ముదిరాజ్,ఓదెల సత్యనారాయణ ఉన్నారు.

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత ఆధ్వర్యంలో..

కంటోన్మెంట్, ఫిబ్రవరి 13 : కృష్ణా జలాల పరిరక్షణ కోసం నల్లగొండలో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో మంగళవారం నిర్వహించిన చలో నల్లగొండ బహిరంగ సభకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. కార్ఖానాలోని తన క్యాంపు కార్యాలయం నుంచి ఎమ్మెల్యే లాస్యనందిత నేతృత్వంలో భారీ ఎత్తున పార్టీ శ్రేణులు కదం తొక్కారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లాస్యనందిత మాట్లాడుతూ.. సాగర్ ఎడమ కాల్వ కింద పంటలను ఎండబెట్టి, కృష్ణా జలాల పంపిణీని కేంద్రానికి అప్పగించిన పాపం కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నివేదిత, టీఎన్ శ్రీనివాస్, సంతోష్, కుమార్, తేజ్‌పాల్, కేబీ శంకర్‌రావు, ధీననాథ్ యాదవ్, మురళీయాదవ్ పాల్గొన్నారు.

సీతాఫల్‌మండి కార్పొరేటర్ హేమ ఆధ్వర్యంలో..

సికింద్రాబాద్, ఫిబ్రవరి13 : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నల్లగొండలో జరిగిన సభకు సికింద్రాబాద్ నుంచి నాయకులు, కార్యకర్తలు భారీగా కార్లతో తరలి వెళ్లారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావుగౌడ్‌తో పాటు కార్పొరేటర్లు శైలజ, హేమ, సునీత, ప్రసన్నలక్ష్మి, పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు. బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్ పిలుపు మేరకు, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు ఆదేశాల మేరకు సీతాఫలమండి కార్పొరేటర్ హేమ ఆధ్వర్యంలో సభకు తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో నాయకులు నవీన్‌చారి, నవీన్‌గౌడ్, గౌస్ బాయ్, లంబుకుమార్, కరాటే రాజు, రాజాసుందర్, మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి, విజయ, రాణి, చిచ్చా, రాజేశ్, చిట్టి సరోజిని పాల్గొన్నారు.

అడ్డగుట్ట, మెట్టుగూడ కార్పొరేటర్ల ఆధ్వర్యంలో..

అడ్డగుట్ట, ఫిబ్రవరి 13 : నల్లగొండలో బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు ఆదేశాల మేరకు అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో బయల్దేరి వెళ్లారు. మొదటగా కార్పొరేటర్ బీఆర్ఎస్ జెండాను ఊపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి సభకు బయల్దేరారు. ఈ కార్యక్రమంలో పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

మెట్టుగూడలో..

మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత, బీఆర్ఎస్ డివిజన్ ఇన్‌చార్జి కిశోర్ గౌడ్, డివిజన్ పార్టీ శ్రేణులతో కలిసి నల్లగొండ సభకు తరలివెళ్లారు. అత్యుత్సాహంతో ఎగిరేగిరి పడుతున్న కాంగ్రెస్ శ్రేణులకు నల్లగొండలో నిర్వహించే సభ ద్వారా బీఆర్ఎస్ అధినేత సమాధానామిస్తారని కార్పొరేటర్ రాసూరి సునీత తెలిపారు.

తెలంగాణ భవన్ నుంచి చలో నల్లగొండ సభకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి బస్సు ఎక్కేందుకు వెళ్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత

మెట్టుగూడలో జై తెలంగాణ నినాదాలు చేస్తున్న కార్పొరేటర్ రాసూరి సునీత

పద్మారావునగర్ నుంచి నల్లగొండలో జరిగిన బీఆర్ఎస్ సభకు తరలివెళ్లిన బీఆర్ఎస్ నాయకులు - బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 13



అడ్డగుట్టలో బీఆర్ఎస్ జెండా ఊపి బయల్దేరుతున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

బన్సీలాల్‌పేట్ నుంచి నల్లగొండలో జరిగిన బీఆర్ఎస్ సభకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు - బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 13

19 నుంచి సెల్ట్ తరగతులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 13 : ఉస్మానియా యూనివర్సిటీలోని సెంటర్ ఫర్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ (సెల్ట్)లో ఈ నెల 19 నుంచి తరగతులను నిర్వహించనున్నట్లు సెల్ట్ డైరెక్టర్ ప్రొఫెసర్ సవిన్ సౌడ ఒక ప్రకటనలో తెలిపారు. 'ఎ సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఇంగ్లిష్ కమ్యూనికేషన్ స్కిల్స్ అండ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్' పేరుతో ఆఫ్‌లైన్‌లో నిర్వహించే రెండు నెలల కోర్సుకు ప్రతి రోజూ ఉదయం ఆరున్నర నుంచి ఎనిమిది గంటల వరకు ప్రత్యేక బ్యాచ్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 17 లోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. వివరాలకు 7989903001 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

నేడు ముత్యాలమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ

అమ్మవారికి అభిషేకం చేస్తున్న ఆలయ చైర్మన్ జంపన ప్రతాప్

కంటోన్మెంట్, ఫిబ్రవరి 13 : బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లోని ముత్యాలమ్మ ఆలయం పునఃనిర్మాణం చేపట్టిన నేపథ్యంలో ఆలయ పునఃప్రారంభం, ముత్యాలమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు మూడురోజుల పాటు ఆలయ ప్రాంగణంలో సికింద్రాబాద్ మహంకాళి ఆలయం ప్రధానార్చకులు బ్రహ్మ శ్రీ వేణుమాధవ శర్మ వేద పండితుల బృందం చేతులమీదుగా అలయ చైర్మన్ జంపన ప్రతాప్, ఆలయ ప్రెసిడెంట్ దుర్గయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. రెండోరోజు మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ శిఖర కలశస్థాపన, హోమం, అభిషేకం, మంగళహారతి, అగ్ని ప్రతిష్ఠ నిర్వహించారు. నేడు ఆలయంలో ముత్యాలమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం, బోనాల సమర్పణ, యంత్ర ప్రతిష్ఠ, బలిహారం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులందరూ పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని వేద పండితులు వేణుమాధవ శర్మ తెలిపారు.

వీధి కుక్కలను సంరక్షించాలి



సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో సమావేశమైన అధికారులు

సికింద్రాబాద్, ఫిబ్రవరి 13 : వేసవిలో వీధికుక్కల సంరక్షణకు జంతు ప్రేమికులతో పాటు అధికారులు కృషి చేయాలని జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్ అన్నారు. మంగళవారం సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో ఆయన వెటర్నరీ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అదనపు కమిషనర్ (హెల్త్) కుక్కల సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు, రేబిస్ నిరోధక టీకాలపై సమీక్షించారు. దప్పికతో కుక్కలు చికాకు వల్ల దాడులు చేసే అవకాశం ఉన్నందున నిర్మానుష్య ప్రాంతాల్లో నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహారాన్ని అందించుటకు తగిన స్థలాలు గుర్తించి జంతు ప్రేమికుల సహకారంతో అందుబాటులో ఉండేటట్లు చూడాల్సిందని అధికారులను కోరారు. సమావేశంలో డా. అబ్దుల్ వకీల్, చీఫ్ వెటర్నరీ ఆఫీసర్, అన్ని జోన్ల డిప్యూటీ డైరెక్టర్లు, డా.విల్సన్, డా.సుకునందన్ రెడ్డి, డా.శ్రీనివాస్ రెడ్డి, డా.చక్రపాణి రెడ్డి, డా. రణజిత్ , అసిస్టెంట్ డైరెక్టర్ డా.సద్గుణ దేవి పాల్గొన్నారు.

పరీక్షా ప్యాడ్లు పంపిణీ

వెస్ట్ మారేడ్‌పల్లిలోని మునగా రాంమోహన్‌రావు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, పికెట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, బాప్టిస్ట్ హైస్కూల్, ప్రభుత్వ బాలికల పాఠశాల పికెట్ విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లను బీజేపీ నాయకులు, పల్లవి ఫౌండేషన్ చైర్మన్ మల్క కొమరయ్య పంపిణీ చేశారు. - మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 13

ఆకాశవాణి కేంద్రాన్ని సందర్శించిన జర్నలిజం విద్యార్థులు

ప్రపంచ రేడియో దినోత్సవం సందర్భంగా ఆకాశవాణి కేంద్రాన్ని ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం విభాగం విద్యార్థులు మంగళవారం సందర్శించారు. విభాగం హెడ్ డాక్టర్ టి. సతీశ్‌కుమార్ పర్యవేక్షణలో డాక్టర్ కె. రామస్వామి ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటనకు వెళ్లిన బృందం కేంద్రం పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ రంగంలో ఉండే అవకాశాలపై వారికి ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రామింగ్ డైరెక్టర్ ఉదయ్‌శంకర్ వివరించారు. - ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 13

దేశ వ్యాప్త రవాణా బంద్‌ను విజయవంతం చేయాలి

సికింద్రాబాద్, ఫిబ్రవరి 13:దేశ వ్యాప్తంగా ఈ నెల 16న జరిగే రవాణా బంద్‌ను విజయవంతం చేయాలని ఆటో డ్రైవర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహ్మద్ ఉమర్‌ఖాన్ పిలుపునిచ్చారు. మంగళవారం సీతాఫల్‌మండిలో విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో, క్యాబ్, లారీ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఒక్క రోజు బంద్‌కు పిలుపునిచ్చినట్లు వివరించారు. ముఖ్యంగా డ్రైవర్ల భవిష్యత్తుపై ప్రభావం చూపే హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని, ఆటో మీటర్ రేట్లు పెంచాలని, ఆటో రవాణా రంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.

ఆటో డ్రైవర్స్ యూనియన్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహ్మద్ ఉమర్‌ఖాన్ ఆధ్వర్యంలో నాయకులు సీతాఫల్‌మండి ఆటోస్టాండ్‌లో బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు.

యాదవులను విస్మరిస్తే గుణపాఠం తప్పదు



యల్లావుల చక్రధర్‌యాదవ్

అమీర్‌పేట్, ఫిబ్రవరి 13 : యాదవులను విస్మరిస్తే కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదని తెలంగాణ యాదవ మహాసభ అధ్యక్షుడు యల్లావుల చక్రధర్ యాదవ్ అన్నారు. మంగళవారం సనత్‌నగర్‌లోని మహాసభ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ప్రభుత్వమేదైనా యాదవులను ప్రోత్సహించేవారన్నారు. తెలంగాణ తొలి ప్రభుత్వంలో కేసీఆర్ యాదవులకు సముచిత స్థానం కల్పించారని, ఒక మంత్రి, పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ, ఒక వైస్‌చాన్స్‌లర్ మాత్రమే కాకుండా అనేక ఇతర పదవులు కల్పించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రేటర్‌లో మాత్రమే రెండు సీట్లు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. మంత్రి వర్గ విస్తరణలో నగరం నుంచి అంజన్‌కుమార్‌యాదవ్‌కు చోటు కల్పించాలని, అనిల్‌కుమార్ యాదవ్‌కు పార్లమెంట్ సీటు ఇవ్వాలన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో..

కృష్ణానదీ జలాల సమస్యపై నల్లగొండ బహిరంగ సభకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు కొంపల్లి నరేశ్, జంగయ్య పాల్గొన్నారు. - ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 13

శుభాకాంక్షలు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 13: నగర డిప్యూటీ మేయర్‌గా బాధ్యతలు స్వీకరించి మూడేండ్లు పూర్తవుతున్న సందర్భంగా మోతె శ్రీలత శోభన్‌రెడ్డిని తార్నాకలోని ఆమె క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ హేమలత, మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ వెంకటేశ్, ఏఈ వెంకటేశ్, జవాన్లు, శానిటేషన్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జీహెచ్ఎంసీ అధికారులు

సెయింట్ ఫ్రాన్సిస్ మహిళా కళాశాల వార్షికోత్సవం

జ్యోతి వెలిగించి కళాశాల వార్షికోత్సవాన్ని ప్రారంభించిన అతిథులు

అమీర్‌పేట్, ఫిబ్రవరి 13 : పుస్తకాలతో పాటు జీవితం నుంచి సంగ్రహించాల్సిన విషయాలు ఉంటాయని లీడర్ షిప్ కోచ్, ఆర్గనైజేషనల్ ట్రాన్స్‌ఫార్మేషన్ గురు ఆనంద్ పిళ్లై పేర్కొన్నారు. బేగంపేట్‌లోని సెయింట్ ఫ్రాన్సిస్ మహిళా కళాశాల వార్షికోత్సవం మంగళవారం కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆనంద్ పిళ్లై, గౌరవ అతిథులు ఎన్‌డీటీవీ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ఉమాసుధీర్, సికింద్రాబాద్ ప్రావిన్స్.. సిస్టర్స్ ఆఫ్ చారిటీ, ప్రొవిన్షియల్ సుపీరియర్ రె.డా.సిస్టర్ ఆల్ఫోన్సా వటోలి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా జోసెఫ్‌తో కలిసి ప్రారంభించారు. ఎన్‌డీటీవీ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ ఉమాసుధీర్ మాట్లాడుతూ.. మహిళలు రాజకీయంగా రాణించాలని, దీనికి అమల్లోకి వచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లు అనుకూలంగా మారిందన్నారు.

ఎస్ఆర్ నగర్ పరిసర ప్రాంతాల్లో గస్తీ పెంచండి

అమీర్‌పేట్, ఫిబ్రవరి 13 : ఎస్ఆర్ నగర్ పరిసర ప్రాంతాల్లో పోలీస్ గస్తీని ముమ్మరం చేయాలని కోరుతూ రాయల సేవా సమితి ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఆర్.సి. కుమార్ మంగళవారం ఇన్‌స్పెక్టర్ పి.సతీశ్‌కు విజ్ఞాపన పత్రం అందజేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో శాలువా కప్పి అభినందనలు తెలిపారు. బల్కంపేట, ఎస్ఆర్ నగర్ పరిసరాల్లో పోలీసులకు సమితి తరపున పూర్తి సహకారాన్ని అందిస్తుందని ఆర్.సి. కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి డి.పార్థసారథి, ఎస్ఆర్ నగర్ వయోధికుల మండలి సలహాదారు కాసాని సహదేవ్‌గౌడ్, మండలి ప్రతినిధి యాదగిరి పాల్గొన్నారు.

ఓయూలో చైన్ స్నాచింగ్..!

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 13 : ఉస్మానియా యూనివర్సిటీలో మంగళవారం సాయంత్రం చైన్‌స్నాచింగ్ ఘటన చోటు చేసుకున్నది. ఆక్సిజన్ పార్కుకు వాకింగ్‌కు వచ్చిన తల్లీకూతుళ్లపై ఓ వ్యక్తి దాడిచేసి బంగారు ఆభరణాలు లాక్కొని పారిపోయాడు. ఓయూ పోలీసుల కథనం ప్రకారం.. డీడీ కాలనీలో నివాసముండే స్వాతి, తన తల్లి వెంకటరమణతో కలిసి వాకింగ్ వచ్చింది. వాకింగ్ చేస్తుండగా మంకీ క్యాప్ ధరించిన వ్యక్తి దాడిచేసి నాలుగు తులాల మంగళసూత్రాన్ని లాక్కునే ప్రయత్నం చేశాడు. ఇందులో రెండు తులాల గొలుసు ఆమె పట్టుకోగా, మరో రెండు తులాల గొలుసు చోరీకి గురైంది. అంతలో అక్కడికి ఆమె తల్లి వచ్చి తనపై దాడి చేశారని పేర్కొంది. మెడలోని రెండు తులాల మంగళసూత్రంలో అరతులం మాత్రం పోకుండా పట్టుకున్నది. మొత్తమ్మీద మూడున్నర తులాల ఆభరణాలు చోరీకి గురయ్యాయి. బాధితులు ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

'అవార్డులు బాధ్యత పెంచుతాయి'

కోర్టులు, న్యాయ వ్యవహారాల్లో పేదలకు ఉచిత న్యాయ సలహాలు, సూచనలు చేస్తున్న హైకోర్టు ప్రముఖ న్యాయవాది డి.మాధవికి విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ సంస్థ అవార్డుతో సన్మానించింది. ఓ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఈ.వి.వేణుగోపాల్ ఈ అవార్డు అందజేశారు. డి. మాధవి మాట్లాడుతూ.. తన సేవలను గుర్తించి అవార్డు అందించడంతో సమాజంపై బాధ్యత మరింత పెరిగిందని ఆమె అన్నారు. - అమీర్‌పేట్, ఫిబ్రవరి 13

అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి జైలు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 13 : యువతితో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తికి జైలు శిక్ష విధించిన ఘటన తుకారాంగేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్ 2020లో మహేంద్రహిల్స్‌లోని బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల విద్యార్థినితో అసభ్యంగా మాట్లాడుతూ వేధింపులకు గురి చేశాడు. విషయం తెలుసుకున్న విద్యార్థిని తల్లిదండ్రులు తుకారాంగేట్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. సదరు వ్యక్తిపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. మంగళవారం నాంపల్లిలోని మెట్రోపాలిటన్ కోర్టులో నిందితుడిని హాజరుపర్చగా 12వ అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి సదరు వ్యక్తికి ఐదేండ్లు జైలు శిక్షతో పాటు రూ.12 వేల జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ఉప్పల్, ఫిబ్రవరి 13 : నిజి షోటోకాన్ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్-2024 పోటీలు రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియం విశాఖపట్నంలో ప్రెసిడెంట్ అండ్ చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఎస్పీ ఎంవీ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో హబ్సిగూడ కేడీఆర్ బిట్స్ త్వైకాండో అకాడమీ విద్యార్థులు కటాస్, కొమ్ముతే విభాగంలో గోల్డ్, 3 సిల్వర్, 12 బ్రాంజ్ మెడల్స్ సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు.